ప్రజాశక్తి

శుక్రవారం 26 డిసెంబర్ 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా





విజయవాడ గుణదల, కృష్ణాజిల్లా పెద అవుటపల్లిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ఫాదర్లు

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

● శాంతి, కరుణ, ప్రేమే క్రీస్తు సందేశం : మంత్రి కొల్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : శాంతి, కరుణ, ప్రేమల కలబోత క్రిస్మస్ పండుగ అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా గురువారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలవ్యాప్తంగా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. విజయవాడ గుణదల, పెద అవుటపల్లి తదితర ప్రధాన ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మచిలీపట్నంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు మాట్లాడుతూ శాంతీ సహనం మాత్రమే మానవ జీవితానికి అసలైన మార్గమని క్రీస్తు చేసిన బోధనల సారాంశమన్నారు. నోబెల్ కాలనీలోని నోబెల్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ సమీపంలోని హైని చర్చిలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుప్తా సెంటర్‌లో మల్కాపట్నం అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేశారు.



మచిలీపట్నంలో అన్నదానం చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, ఎస్‌సి, ఎస్‌టి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుమ్మడి విద్యాసాగర్, టిడిపి పట్టణ అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి రోడ్ల మరమ్మతులు పూర్తి

అధికారులను ఆదేశించిన మంత్రి జనార్దన రెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ : సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రహదారులను గుంతల రహితంగా తీర్చిదిద్దాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి కృష్ణా, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల ఆర్ అండ్‌బి ఉన్నతాధికారులతో ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి జనార్దనరెడ్డి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మూడు జిల్లాలలోని రహదారుల ప్రస్తుత పరిస్థితి, జరుగుతున్న పనుల స్థితిగతులపై ఆరా తీశారు. మూడు జిల్లాలలో ఉన్న మొత్తం 10,880 కిలో మీటర్ల పొడవైన ఆర్ అండ్ బి రహదారులను (రాష్ట్ర రహదారులు 3,312 కిమీ, జిల్లా ప్రధాన రహదారులు 7,575 కిమీ) పూర్తిగా గుంతలు లేని విధంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఎక్కడైనా గుంతలు ఏర్పడితే, వాటిని తప్పనిసరిగా జనవరి 10వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. మూడు జిల్లాలలోని అన్ని ఆర్ అండ్ బి రహదారులను సంక్రాంతి నాటికి గుంతల రహితంగా తీర్చిదిద్దాలన్నారు. గతంలో కూటమి ప్రభుత్వం.. రాష్ట్రంలో అధికారం చేపట్టే నేటికి అధ్వానంగా ఉన్న రహదారులను ఛాలెంజ్‌గా తీసుకుని తీర్చిదిద్దినట్లు చెప్పారు. గత ఏడాది సంక్రాంతికి పొరుగు రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్ వచ్చిన ఇతర రాష్ట్రాల ప్రజలు, స్థానికులు రాష్ట్రంలో రహదారులు మెరుగుపడటంపై సంతోషం వ్యక్తం చేసిన పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో రహదారులు మెరుగుపడిన విషయంలో క్షేత్రస్థాయి ప్రజల్లో సంతప్తి స్థాయి పెరిగిన మాట వాస్తవమన్నారు. గతంలో సీఎం చంద్రబాబు సైతం రాష్ట్రంలో రహదారుల పనుల పురోగతిపై తన సంతప్తిని పలు సందరాల్లో వ్యక్తం చేశారని చెప్పారు. ఈ క్రమంలో నేడు అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ.. రాష్ట్రంలో రహదారుల మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్రాంతి తర్వాత రాష్ట్రంలో వెహికల్ మూమెంట్‌కు ఇబ్బంది లేకుండా.. ప్రజల సంతప్తి స్థాయిలను పెంచే విధంగా రోడ్లను అభివద్ధి చేయాలన్నారు. ముఖ్యంగా 3 జిల్లాల్లోని రాష్ట్ర రహదారులు, జిల్లా, ఇతర రహదారుల అభివద్ధి అప్గ్రేడేషన్ పనులు, వార్షిక నిర్వహణకు మంజూరైన అన్ని పనులను వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అన్ని పనుల బిల్లులను జనవరిలోపు అప్‌లోడ్ చేయాలని, బిల్లుల తయారీ, అప్‌లోడ్ ప్రక్రియలో కాంట్రాక్టర్లకు సహకరించి, సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించారు. మొత్తం 1,775 కిమీ రహదారులకు మంజూరైన పనులను జూన్ నాటికి పూర్తి చేస్తామని మంత్రికి అధికారులు వివరించారు. రాష్ట్ర రహదారులు, రాష్ట్ర హైవేల పనుల టెండర్ల కాలపరిమితిని వారంగా నిర్ణయించాలని ఇంజినీర్-ఇన్-చీఫ్ (ఆర్ అండ్ బి) ప్రతిపాదించిన సూచనను మౌఖికంగా ఆమోదించినట్లు మంత్రి వివరించారు. గుంతల రహిత రహదారుల పనులు, ఇతర పునరుద్ధరణ పనులకు సంబంధించిన అన్ని బిల్లులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. జనవరి 10 లోపు ఏవైనా సమస్యలు ఎదురైతే తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏపీ ఆర్‌డిసి ఎమ్‌డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ ఈఎన్‌సి వివేకానంద రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ 3 జిల్లాల డిఈ, ఈఈలు పాల్గొన్నారు.

హైకోర్టు భవన నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : రాజధాని ప్రాంతంలో శాశ్వత హైకోర్టు భవన నిర్మాణానికి రాఫ్ట్ ఫౌండేషన్ పనులను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గురువారం ప్రారంభించారు. నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి పనులు ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ బి+జి+7 అంతస్తుల్లో ఐకానిక్ భవనంగా హైకోర్టు నిర్మాణం జరుగుతుందని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నా యన్నారు. మొత్తం ఏడు భవనాలను ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్నామని చెప్పారు. నార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ ఇచ్చిన డిజైన్‌తో హైకోర్టు పనులు ప్రారంభించినట్లు చెప్పారు. మొత్తం 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 52 కోర్టు హాళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. 2 ,4, 6వ అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఉంటాయన్నారు. 8వ అంతస్తుల్లో ప్రధాన న్యాయమూర్తి కోర్టు ఉంటుందని చెప్పారు. మొత్తం 45 వేలటన్నుల స్టీల్‌ను భవనానికి వాడుతామని తెలిపారు. 2027 చివరికి హైకోర్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం చేసిన అవకతవకల వల్ల అమరావతి పనులు ఆలస్యమయ్యాయని పేర్కొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యాన క్రిస్మస్ ఆటల పోటీలు

వార్త 2లో



ఉపాధి హామీ నూతన బిల్లు ప్రతులను దహనం చేస్తున్న సిపిఎం నాయకులు కోట కళ్యాణ్, గోపాల్

'ఉపాధి' నూతన బిల్లు ప్రతులు దహనం

వార్త 2లో

గ్రేటర్ విజయవాడపై సిఎంకు ప్రతిపాదనలు

● చంద్రబాబును కలిసి వినతిపత్రం అందించిన ఎంపి కేశినేని, ఎంఎల్ఎ గద్దె

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ సుస్థిర, ప్రణాళికబద్ధమైన అభివద్ధికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించి గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చేయటం అత్యవసరమని సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సచివాలయంలో వీరివురు సీఎం చంద్రబాబును గురువారం కలిసి ప్రతిపాదనలు అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుపై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. నగర పరిసరాల్లోని 75 గ్రామాలు విలీనమై గ్రేటర్ విజయవాడ కార్పొరేషన్ ఏర్పాటు జరిగితే పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లు, పర్యాటక పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం లభించి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని పేర్కొన్నారు. సమగ్ర నీటి సరఫరా, వరద నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయటానికి అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా-కష్ణా జిల్లాల మధ్య ఉన్న పరిపాలనా విభజన వల్ల పోలీస్, రవాణా, శాంతి భద్రతలు, విమానాశ్రయ పరిపాలన వంటి అంశాల్లో తలెత్తుతున్న ప్రోటోకాల్ ఇబ్బందులకు ఒక పరిష్కారం లభిస్తుందన్నారు. విజయవాడ నగరాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె చేసిన ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.



ఎంపి కేశినేని శివనాథ్, ఎంఎల్ఎ గద్దె రామమోహనరావుతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఎంపిడిఒకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నేతలు కోట కళ్యాణ్, గోపాల్ తదితరులు

'ఉపాధి' నూతన బిల్లు ప్రతులు దహనం

ప్రజాశక్తి - నందిగామ : పనిహక్కును కాలరాసి గాంధీ పేరును తొలగించి జీ రాం జీ పేరుతో తెచ్చిన ఉపాధి కొత్త చట్టాన్ని రద్దు చేయాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్ డిమాండ్ చేశారు. 2005 చట్టాన్ని బలోపేతం చేసి అమలు చేయాలని కోరారు. ఈ మేరకు నందిగామ ఎంపిడిఒకు వినతిపత్రం అందశారు. ఈసందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ ఈనెల 27న జిల్లావ్యాప్తంగా జరిగే నూతన బిల్లు ప్రతులను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. నూతన బిల్లులు పూర్తిగా పని హక్కును కోల్పోయేలా చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రాలపై భారం పడుతుందన్నారు. ఉపాధి పనులు తగ్గించి దినాలు 125కి పెంచారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించు కోకపోతే పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. గత రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకే కాకుండా సన్న, చిన్న కారు రైతులకు అన్నం పెట్టి, లక్షలాది ఎకరాల పేదల భూమిని అభివద్ధి చేసి. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, పేదలకు ఆత్మస్థైర్యాన్ని, ఆర్థిక స్వాలంబనను, భూస్వామ్య దౌర్జన్యాలను ఎదుర్కొనే శక్తి నిచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎన్డీఏ ప్రభుత్వం రద్దు చేయటం దుర్మార్గమన్నారు. గుండెకాయ లాంటి హక్కును కాలరాసి మొండెం లేని తలకాయలాగా జీ రాం జీ పేరుతో కొత్త చట్టాన్ని తెచ్చి కోట్లాదిమంది పేదలకు బిజెపి నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం తీవ్రమైన ద్రోహం చేస్తోందన్నారు. దీనిపై మన రాష్ట్రంలోని కూటమి నేతలు, వైసిపి నేతలు నోరు మెదపకపోవడం రాష్ట్రానికి ద్రోహం చేయడమే అవుతుందన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి గాంధీని చంపిన గాడ్సే పేరు వచ్చేలా జీ రామ్ జీ అని పేరు మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2005 చట్టాన్ని మరింత బలోపేతం చేయాలని, కోట్లాది మందికి గ్యారెంటీ హక్కును రద్దు చేస్తూ 2025 కొత్త చట్టాన్ని రద్దు చేయాలని, డిసెంబర్ 27వ తేదీ ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్, జి గోపి నాయక్, లాజర్, శ్రీను నాయకులు పేర్కొన్నారు.

వాజ్‌పేయి జయంతి

విజయవాడ : మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని శ్రీరంగ భవన విజయ సేవా సంఘం (ఆంధ్రప్రదేశ్) వారు గురువారం స్థానిక గాంధీనగర్ వి.హెచ్. గ్రంథాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి 'వ్యాఖ్యాన కళా శిరోమణి' వేముల హజరతయ్య గుప్తా అధ్యక్షత వహిస్తూ– ఉచితాలు మానేయాలని వాజ్‌పేయి చెబుతుండే వారని గుర్తుచేశారు. జీవించే మార్గాలు అందుబాటులోకి తేవాలని ఆకాంక్షించే వారన్నారు. ఈసందర్భంగా కవి సమ్మేళనం, కవితల పోటీ కూడా జరిపి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భీశెట్టి ప్రసాదరావు, బండారు నరసింహారావు, పుప్పాల సుబ్బారావు, నవనీతం సాంబశివరావు, రమణ తదితరులు పాల్గొన్నారు. గొట్టుపల్లి ఉమామహేశ్వరరావు నిర్వహణలో సంగీత విభావరి జరిగింది. మాధవి, ఎన్.ఝాన్సీ, వెంకటేష్, రవివర్మ, వి.సురేష్ తదితరులు ఆయా సినిమాల్లోని పాటలు పాడి ప్రేక్షకుల్ని అలరించారు.

8 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

ప్రజాశక్తి - నాగాయలంక : పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడిచేశారు. 8 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారు. గురువారం తెల్లవారుజామున నాగాయలంక మండలం కమ్మనమోలు పరిధిలో పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారంతో నాగాయలంక ఎస్సై రాజేష్ హుటాహుటిన తన సిబ్బందితో మెరుపు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 8 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. 6800 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యాన

క్రిస్మస్ ఆటల పోటీలు



లెమన్ స్పూన్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న మహిళలు; చిన్నారులు



విస్సన్నపేట : క్రిస్మస్ పండుగ సందర్భంగా ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యాన విస్సన్నపేట మండలం తాతకుంట్ల ఆర్‌సిఎం చర్చి ఆవరణలో, విస్సన్నపేట కొత్తపేటలో ఆటల పోటీలు నిర్వహించారు. లెమన్ స్పూన్, కొవ్వొత్తులు, బెలూన్స్ పోటీలు నిర్వహించారు. తాతకుంట్ల గ్రామంలో నిర్వహించిన కొవ్వొత్తుల వెలిగించే పోటీల్లో మొదటి బహుమతి గద్దల రాము, సుమలతలకు లభించింది. లెమన్ స్పూన్ మొదటి బహుమతి రజిని, వెన్నెల రాణి దక్కింది. విజేతలకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం, రైతు సంఘం నాయకులు గద్దల రామకృష్ణ, తాతకుంట్ల ఆర్‌సిఎం చర్చి పాస్టర్ మారిహో ఫాదర్ సూరమ్మ ప్రభాకర్ రావు నిర్మల బహుమతులను చేశారు. విస్సన్నపేట కొత్తపేటలో జరిగిన ఆటల పోటీల్లో లెమన్ స్పూన్ మొదటి బహుమతి అభి, ద్వితీయ బహుమతిని లిఖిత్, తృతీయ బహుమతిని ఆసిఫ్, బెలూన్స్ మొదటి బహుమతి సాయి, ద్వితీయ బహుమతి హర్షల్, తృతీయ బహుమతి షేక్ మెమినాలకు దిక్కింది. విజేతలకు బహుమతులను కోటపాటి సుశీల, సత్యనారాయణ, ఐద్వా మండల కార్యదర్శి వినుకొండ రంగారాణి, అధ్యక్షులు కరెడ్ల ధనలక్ష్మి, సిఐటియు మండల కన్వీనర్ ఆకుల శ్రీనివాసరావు అందజేశారు.

బహుమతులు అందిస్తున్న నాగరాజు, జ్ఞానరత్నం, రామకృష్ణ



పర్యాటక రంగంలో విస్తృత సేవలకు కృషి

ఆంధ్రా ట్యాక్సీ యాప్ ఆవిష్కరణలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : ఆర్థిక వ్యవస్థకు కీలక చోదకశక్తిగా ఉన్న పర్యాటక రంగంలో ఎన్‌టిఆర్ జిల్లాను నెంబర్ వన్‌గా నిలిపేందుకు భాగస్వామ్య పక్షాలతో కలిసి యంత్రాంగం కృషి చేస్తోందని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో రూపొందించిన ఆంధ్రా ట్యాక్సీ యాప్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. ట్యాక్సీ, ఆటో యూనియన్ల ప్రతినిధులు, డ్రైవర్లు, పర్యాటక, రవాణా శాఖ అధికారులు తదితరులతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివద్ధికి విశేష కృషి చేస్తోందన్నారు. జిల్లాలో ఆధ్యాత్మిక, పర్యావరణ, చారిత్రక పర్యాటక అభివద్ధికి విస్త త అవకాశాలున్నాయని.. ఈ నేపథ్యంలో పర్యాటకులకు అందుబాటు ధరల్లో సురక్షితమైన, సంతోషకరమైన విహారయాత్ర సేవలను ఈ ప్రత్యేక యాప్ ద్వారా అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సౌకర్యవంతమైన ప్రయాణానికి సరైన ఎంపిక ఆంధ్రా ట్యాక్సీ అని.. ఇందులో ఎన్‌టిఆర్ టూరిజం వివరాలు, వ్యవసాయ డ్రోన్ సేవలు, రవాణా సేవలు, సమీప పోలీస్ స్టేషన్‌కు అనుసంధానమైన ఎస్‌వోఎస్ సేవలు తదితరాలు అందాబాటులో ఉంటాయన్నారు. మొబైల్ యాప్‌తోపాటు క్యూఆర్ కోడ్, వాట్సాప్, వెబ్‌సైట్ ద్వారా కూడా ఆటో, ట్యాక్సీ తదితర సేవలను బుకింగ్ చేసుకునే వీలుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి ఒక రోజు, రెండు రోజులు, మూడు రోజులు, నాలుగు రోజుల పర్యాటక ప్యాకేజీలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఒకరోజు ప్యాకేజీలో శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం, బెరం పార్కు, కొండపల్లి కోట, పవిత్రసంగమం (ఫెర్రీ ఘాట్), భవానీ ఐలాండ్, బాపూ మ్యూజియం, గాంధీ హిల్ ఉంటాయన్నారు. ఇదేవిధంగా మిగిలిన ప్యాకేజీల పూర్తి వివరాలు యాప్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. పర్యాటకులకు సేవలందించేందుకు ఇప్పటికే ఔత్సాహిక యువతీయువకులకు గైడ్లుగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వ వేదికగా అత్యంత సురక్షితమైన ఈ యాప్‌ను పర్యాటకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆటో, ట్యాక్సీలను నడిపే వారు జిల్లా పర్యాటక రాయబారులని.., వారు అందించే సేవలు పర్యాటకులకు మధురానుభూతులు మిగిల్చేలా ఉండాలని పేర్కొన్నారు. తద్వారా విజయవాడతోపాటు జిల్లాకు కీర్తిప్రతిష్టలు పెరుగుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. యాప్ సేవలను నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. పర్యాటకుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకునేందుకు కూడా వీలుకల్పించామన్నారు. ఉత్తమ సేవలు అందించిన వారిని సముచిత రీతిలో సత్కరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆవిష్కరణ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మొబైల్ యాప్ ద్వారా ట్యాక్సీ, ఆటో రైడ్‌లను బుక్ చేసుకొని బెంజ్‌సర్కిల్ వరకు ప్రయాణించారు. యాప్ ద్వారా అందుతున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, ఇన్‌ఛార్జ్ ఆర్‌టీవో కె.వెంకటేశ్వరరావు, విజయవాడ ట్యాక్సీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.సాయిప్రసాద్, కోర్ కమిటీ సభ్యులు వి.బాబూరావు, రాష్ట్ర ఆటో ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.ఆదిబాబు, ట్యాక్సీ, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రా ట్యాక్సీ యాప్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

వాటర్ కూలర్ బహూకరణ

విజయవాడ రూరల్ : క్రిస్మస్‌ను పురస్కరించుకుని విజయవాడ రూరల్ మండలం నున్నలోని సీఎస్ఐ చర్చికి ఆటో డ్రైవర్ పరసా సురేష్, జోష్న దంపతులు వాటర్ కూలర్‌ను గురువారం బహుకరించారు. క్రిస్మస్ పండుగ రోజున సంఘస్తులు, భక్తుల సమక్షంలో సీఎస్ఐ చర్చి ఫాదర్ జాన్ వెస్లీకీ దానిని అందజేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ సురేష్ దంపతులను ఆయన అభినందించారు.





దుప్పట్లు అందిస్తున్న దృశ్యం

వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పాతఎడ్లలంక గ్రామంలోని 160 మంది వృద్ధులు, వికలాంగులకు దుప్ప ట్లు పంపిణీ చేశారు. గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ గ్రామానికి చెందిన సుదీప్, ఉష ,బచ్చు ప్రసన్నకుమార్, గిరీశం, దేవిడ్ లు 30 వేల విలువగల దుప్పట్లను ఎస్‌డిఏ సంఘస్తులకు అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ యేసు చూపిన సన్మార్గంలో నడవాలన్నారు. మునిపల్లి వెంకటేశ్వ రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



తోపుడుబండ్లు అందిస్తున్న దృశ్యం

తోపుడుబండ్లు అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలకు చెందిన పేదలకు జీవనోపాధి నిమిత్తం 16 తోపుడుబండ్లను నియోజకవర్గ యువ నాయకులు బోడే వెంకట్రామ్ గురువారం అందిం చారు. ఆర్థికంగా వెనకబడి ఎన్నో ఇబ్బందులు పడుతున్న పేదవారికి సేవాభిమానంతో తోపుడుబండ్లు పంపిణీ చేశామని ఈసందర్భంగా వెంకట్రా అన్నారు. కష్టంలో ఉన్న పేదవాడికి ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ఈసందర్భంగా ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



హరికృష్ణను సన్మానిస్తున్న కూటమి నాయకులు

హరికృష్ణకు సన్మానం

ప్రజాశక్తి-కంకిపాడు : కృష్ణాజిల్లా మచిలీ పట్నం పార్లమెంటరీ టీడీపీ స్పోక్ పర్సన్‌గా నియమితులైన కంకిపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణను మండల అధ్యక్షుడు జంపాని వెంకటేశ్వరరావుతో పాటు, నేతలు సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు టిడిపి నాయకులు చిట్టూరి నాగేశ్వరరావు, వీరంకి శ్యామ్, దేగల శ్రీను, దేవుడు, బాజీ, కొడాలి శ్రీకాంత్, మొవ్వ కొండ, కోడెల సురేష్, కోపూరు నరేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మల్లవల్లి పారిశ్రామికవాడ సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగు టూరు) : మల్లవల్లి పారిశ్రామికవాడలోని సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని పారిశ్రామికవేత్తలకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటైన మల్లవల్లి నోటిఫైడ్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీసెస్ సొసైటీ కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిసి పారిశ్రామిక వాడలోని విద్యుత్ సరఫరా అంతరాయాలు, కొత్త పరిశ్రమల నిర్మాణానికి అవసరమైన మట్టి లభ్యత, మరియు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు వంటి ప్రధాన సమస్యలను పరిష్కరిం చాలని కోరారు.ఈ సమస్య లపై సానుకూలంగా స్పందించిన వెంకట్రావు, విద్యుత్ అంతరాయాలు నివారించేందుకు విద్యుత్ కేంద్రం మంజూరు అయ్యిం దని, పనులు వెంటనే ప్రారం భించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపించామని. అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు గొట్టుముక్కల రవికుమార్, ఉపాధ్యక్షులు వంటిపల్లి వెంకట కిరణ్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావుతో పారిశ్రామికవేత్తలు

మైనార్టీల ఆస్తుల అన్యాక్రాంతానికి కుట్ర

ప్రజాశక్తి-కంకిపాడు : కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల నుంచి ముస్లిం ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశగా అడుగులు వేస్తోందని, దానిలో భాగంగా వక్ఫ్ బిల్లుకు సహకరించడమే ఉదాహరణ అని వైసిపి స్టేట్ మైనార్టీ సెల్ జాయింట్ సెక్రటరీ అష్రఫ్ అహ్మద్ అన్నారు. గురువారం యనమలకుదురులోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళగిరి దగ్గర ఉన్న చినకాకాని దగ్గర అంజుమన్ ఎ ఇస్లామియా సంస్థకు చెందిన సుమారు 72 ఎకరాల వక్ఫ్ భూమిని కూటమిలోని పెద్దలకు దారదత్తం చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శిం చారు. ఇలాంటి ప్రయత్నాలను మానుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని అన్ని మైనార్టీలను కలుపుకొని విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి మైనార్టీలను సమన్వయం చేసి న్యాయం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

పెనమలూరులో బడి పక్కనే బార్

ప్రజాశక్తి-కంకిపాడు : పాఠశాలలకు, దేవాలయాలకు సమీపంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకూడదనే నిబంధనలను ప్రభుత్వం తీసుకువచ్చింది. కానీ కొందరు వ్యాపారులు నిబంధనలు తుంగలో తొక్కి వాటిపక్కన బార్లను బార్లాతెరుస్తున్నారు. పెనమలూరు మండలం గంగూరు చేపలకుంటే సెంటర్ వద్ద మెయిన్ రోడ్డు వద్ద పిల్లలు చదువుకునే స్కూలుకు పక్కనే వైన్ షాపుకు అధికారులు అనుమతులు ఇచ్చారు. వ్యాపారులు నిబంధనలు తుంగలో తొక్కి మద్యం వ్యాపారం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో 10 గంటల నుండి 9 గంటల వరకు వైన్స్, 11 గంటల వరకు బార్ అండ్ రెస్టారెంట్లు ఓపెన్ లో ఉండేవి. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక వైన్స్ 11 గంటల వరకు బార్ అండ్ రెస్టారెంట్లు 12 గంటల వరకు ఓపెన్ చేసి ఉంచేలా నిబంధనలు మార్చారు.దీంతో అక్కడ 24 గంటలూ మద్యం దొరుకుతోంది. ప్రతిరోజూ స్కూల్ పిల్లలు బార్ షాపు మీదగానే స్కూల్‌కు వెళుతున్నారు. కొందరు మందు బాబులు చేసే ఆగడాలకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్కూల్‌కు దూరంగా బార్‌ను తరలించాలని పలువురు కోరుతున్నారు.



ప్రేమ, వినయం, దీనత్వమే క్రీస్తు సందేశం : డాక్టర్ అనూష

ప్రజాశక్తి - మంగళగిరి : క్రీస్తు సందేశాల్లో ప్రధానమైనది ప్రేమ, వినయం, దీనత్వం ప్రధానమైనవని మంగళగిరి ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ పి.అనూష అన్నారు. పట్టణంలోని శాంతిదూత మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సైమన్ మెమోరియల్ ప్రేయర్ హాల్ ప్రాంగణంలో గురువారం ఉదయం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడేరు...సమ సమాజానికి ఆధ్యాత్మిక వాతావరణం ఎంతో దోహద పడుతుందని డాక్టర్ అనూష అన్నారు.. సెల్ ఫోన్స్, సోషల్ మీడియా కాలుష్యం నడుమ నేటి యువత ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయలేక పోతుందని ఆమె అన్నారు.. క్రిస్మస్ వంటి పండుగలు సమాజంలో మార్పు తేవడానికి ఉపయోగ పడాలని డాక్టర్ అనూష ఆకాంక్షించారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ గోలి రామమోహనరావు మాట్లాడుతూ.. ధ్యానం, ప్రార్ధన మనిషి ఆధ్యాత్మికత మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుందని అన్నారు.. ఈ వేడుకల్లో క్రిస్మస్ సందేశాన్ని కె.నోవా సైమన్ అందించారు. వేదిక పై పేదలకు ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్ అనూష ను, డాక్టర్ గోలీ, మినిస్ట్రీస్ ప్రతినిధి కె.కవిత సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండరు ను ఆవిష్కరించారు. ఇంకా డాక్టర్ నిఖిల్ జాషువా తదితరులు పాల్గొన్నారు.





దగ్ధమైన పూరిల్లు

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-చల్లపల్లి : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం ఆయన సంఘటన చల్లపల్లి మండ లం, లక్ష్మీపురం పంచాయతీ శివారు రామానగరంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది.. రామానగరం తోటవారి బజార్లో బడ్డీ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వెలగం అనురాధకు చెందిన తాటాకు ఇంట్లో ఒక్కసారిగా మంటలు రావటంతో, స్థానికుల సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. కుమార్తె ఫీజు కోసం దాచిన పది హేన వేల రూపాయలు మంటల్లో కాలిపోయినట్లు బాధితులు తెలిపారు.

డాక్టర్ జయలక్ష్మి మృతి

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కూచిపూడి పెదపూడి సెంటర్లో గత ఆరు దశాబ్దాలకు పైగా వైద్యరాలుగా సేవలంది ంచిన డాక్టర్ మొవ్వ జయలక్ష్మి బుధవారం రాత్రి మృతి చెందారు. స్థానికంగా శ్రీదేవి నర్సింగ్ హోమ్ ద్వారా (భార్యాభర్తల ఆసుపత్రి) రోగులకు ఎన్నో సేవలు అందించిన ఆమె మృతి సమాచారం తెలుసుకొన్న ఈ ప్రాంత వాసులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈమె భర్త డాక్టర్ మొవ్వ శ్రీరామచంద్రరావు కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందారు. వీరికి కుమారుడు కుమార్తె ఉన్నారు. హైదరాబాదులో ఆమె కుమారుని ఇంటి వద్ద తనువు చాలించిన ఆమె పార్థివ దేహాన్ని మొవ్వ ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య కుటుంబ సభ్యులు, కృష్ణాజిల్లా నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు పావులూరి వెంకటేశ్వరరావు (పసి) వెళ్లి నివాళులర్పించారు.



జయలక్ష్మి (ఫైల్)



కృష్ణారావుకు నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎంవి కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృ ష్ణారావు కృషి వల్లే దివి సీమకు సాగునీరు కష్టాలు తప్పా యని నాగా యలంక ప్రము ఖులు, వెంకటక కృష్ణారావు స్నేహితులు తలశిల జనార్దన్‌రావు తెలి పారు. వెంకట కృష్ణారావు జయంతి వేడుకలను పురస్కరించుకొని గురు వారం అవనగడ్డ రాజీవ్ సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి జనార్దన్‌రావు పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావుతో తనకున్న అనుబంధాన్ని స్మరించు కున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, యువ నాయకులు మండలి వెంకట్రాం ఆయనను ఘనంగా సత్కరించారు. పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ సందర్భంగా సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని అబ్దుల్ కలాం ఆటో యూనియన్, హ దయ స్పందన సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిల్లకల్లు విఆర్ స్కూల్స్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, జియాలజిస్ట్ ధరణికోట వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై ఆటో వర్కర్స్ సంక్షేమానికి తన వంతు సహాయంగా యూనిఫామ్ అందజేయనునట్లు ప్రకటించారు. ఇన్సూరెన్స్, బ్యాడ్జెస్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని కోరారు. తొలుత కేక్ కటింగ్ చేసి పేదలకు వస్త్రాలను, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హ దయ స్పందన సేవాసమితి అధ్య క్షుడు వేల్పుల మాణిక్యరావు, వెంకటాద్రి, ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎస్ వెంకట్, వేల్పుల జ్ఞాన రత్నం అన్నెపాక దుర్గారావు, నటుకుల రవి, ఎం నరేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.



బౌద్ధ స్తూపం సందర్శన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ సమీపంలోని ధనం బోడు స్థూపాన్ని గురువారం మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీరాజ్ జైంట్ సెక్రెటరీ రాజేష్ కుమార్ సింగ్, తహసిల్దార్ మనోహర్, జగ్గయ్యపేట మున్సిపాలిటీ డిఈ శివకోటేశ్వరరావు, ఎఈ హనుమంతరావులతో కలిసి సందర్శించారు. 2200 సంవత్సరాలుకు పైగా చరిత్ర కలిగిన జగ్గయ్యపేట ధనం బోడు బౌద్ధ స్తూపం ప్రాముఖ్యత గురించి రాజేష్ కుమార్ సింగ్ కు వివరించారు. ఈ స్థూపాన్ని అభివృద్ధి చేయటానికి తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సమీప బౌద్ధ స్తూపాలైన మునగచర్ల, గుమ్మడిదూరు బౌద్ధ స్థూపాలు అన్ని కలిపి పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాల్సి ఉంటుందని అధికారులు వివరించారు.

పెద్ద రామాలయంలో వెండి తొడుగు ఏర్పాటు

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణంలోని పెద్ద రామాలయంలో శ్రీ ధన శైల సీతారామచంద్ర స్వామి వారు దేవస్థానం (పెద్ద రామాలయంలో) శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి భక్తుల వితరణతో సుమారు 10 లక్షల రూపాయల విలువచేసే వెండితో స్వామివారికి కవచం ఏర్పాటు చేశారు. గురువారం వెండి కవచనాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదగా దేవస్థానం ప్రైవేట్ ఇంప్రూవ్మెంట్ కమిటీ ప్రతినిధులు పేరూరి కోటేశ్వరరావు, దేవరశెట్టి రామకృష్ణ, తుమ్మేపల్లి అంజి తదితరులు దేవస్థానం అర్చకులు ముడుంబై గోపాలచార్యులు, ఈవో హరి దుర్గా నాగేశ్వరరావు లకు అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామివారికి అలంకరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం సహాయ కార్య నిర్వహణ అధికారి కృష్ణ, ప్రధానార్చకులు సురేంద్ర చార్యులు, ముఖ్య అర్చకులు కిరణ్ కుమార్ ఆచార్యులు, దేవస్థానం కమిటీ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్ దేవరశెట్టి నాగ ప్రసాద్, నాగరాజు పేరూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.





గుణదలలో...



మిన్నంటిన క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ: సెంట్రల్ నియోజకవర్గంలోని దుర్గాపురం హోలీ క్రాస్ చర్చిలో గురువారం పాస్టర్ డాక్టర్ బెన్ హామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ మానవాళికి ప్రేమ, కరుణ, త్యాగం, శాంతి సందేశాన్ని అందిస్తుందన్నారు. యేసుక్రీస్తు చూపిన మార్గం స్వార్థాన్ని విడిచిపెట్టి, పేదల పక్షాన నిలబడి, కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడమేనని పేర్కొన్నారు. అనంతరం పాస్టర్ డాక్టర్ బెన్ హామ్ ఎమ్మెల్యే బొండా ఉమాకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెమీ క్రిస్మస్ వేడుకల కోఆర్డినేటర్ దివి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. **విజయవాడ సిటీ :** ఒన్‌టౌన్ సెయింట్ పాల్స్ సెంటినరీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ పండు జాకోబ్, పాల్ సంజయ్, ప్రేమ్ కుమార్, జీవన్ కుమార్, పాల్ విజయ్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. భవానీపురం ఫిల్ డెల్ఫియా చర్చిలో పాస్టర్ చార్లెస్ జాకబ్ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో వైస్సార్సీపీ గుంటూరు పార్లమెంట్ ఇంచార్జి పోతిన వెంకట మహేష్ పాల్గొన్నారు. **మైలవరం:** మండలంలోని పలు చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పుల్లూరులోని బేతస్త సంఘ కాపరి నతానియల్ పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ మైలవరంలోని పలు చర్చిలకు కేకులు అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. **కంచికచర్ల:** ప్రపంచ మానవాళికి యేసుక్రీస్తు జీవితం ఆదర్శమని, యేసుక్రీస్తు బోధనల సారాంశాన్ని జనులంతా గ్రహించాలని కంచికచర్ల ఆర్‌సిఎం చర్చి ఫాదర్ పేరం దత్తు తెలిపారు. క్రిస్మస్ పండగ సంబరాలతో చర్చిల ప్రాంగణాలు కొత్త వెలుగులు సంతరించుకున్నాయి. మండలంలోని ప్రధాన చర్చిలన్నీ రంగురంగుల విద్యుత్ దీపాలు, నక్షత్రాల అలంకరణలతో కడు రమ్యంగా ముస్తాబయ్యాయి. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మున్సిపల్ కార్మికులు ఆధ్వర్యంలో జరిగిన క్రిస్టమస్ వేడుకలలో మున్సిపల్ కమిషనర్ వి.వెంకటరత్నం పాల్గొన్నారు. కేజ్ కట్ చేసి క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్, శానిటరీ మేస్త్రి బి శ్రీను , కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ జి సురేష్, టి కష్ణ ఇతర కార్మికులు పాల్గొన్నారు. మండల పరిధిలోని కేతన కొండ గ్రామంలో గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా చర్చిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ మొగులూరి ఎలీషా ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథులుగా జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహన్రావు (గాంధీ), సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా పాల్గొన్నారు. బాలలు ప్రదర్శించిన ఏసు పుట్టుక నాటకం విశేషంగా కట్టుకుంది. అతిథులు గ్రేస్ మినిస్ట్రీస్ పాస్టర్ ఎలిషాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కష్ణమోహన్, జనసేన కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, కేతన కొండ టిడిపి నాయకులు కొమ్మూరు గోపాల్‌రావు పాల్గొన్నారు. మూలపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు. **తిరువూరు:** ఏసుక్రీస్తు మానవ హృదయాల్లో జన్మించిన నాడే నిజమైన క్రిస్మస్ అని తిరువూరు ఆర్సీఎం చర్చి ఫాదర్ రెవరెండ్ విజయకుమార్ అన్నారు. తిరువూరు విచారణ పరిధిలో నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. తిరువూరు సీఎస్ఐ టౌన్ చర్చిలో రెవరెండ్ శాంసన్, గ్యాస్ కంపెనీ సెంటర్లోని క్రౌన్ బాప్టిస్టు చర్చిలో పాస్టర్ మాదాసు జోనాథన్, క్రీస్తు సంఘం చర్చిలో పాస్టర్ ఇస్రాయేల్, ఎల్ ఎఫ్ చర్చిలో పాస్టర్ జార్జి ముల్లర్, ఏల్ బేతేల్ చర్చిలో పాస్టర్ రవి డేనియేల్. కల్వరి చర్చిలో పాస్టర్ కృపాకర్ అధ్వర్యంలో క్రిస్మస్ ప్రార్థనలు జరిగాయి. **పెనుగంచిప్రోలు:** సీయోను ఫెయిత్ మినిస్టీస్ ప్రార్థన మందిరంలో పాస్టర్ ఐలుపోగు జయరాజ్, రాజేష్, రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. పెనుగంచిప్రోలు గ్రామం సత్రం సెంటర్, బీసీ కాలనీలో రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో జగ్గయ్యపేట నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు, వితంతువులకు నూతన వస్త్రాలను, దుప్పట్లు అందజేశారు. **జగ్గయ్యపేట:** లోక రక్షకుడైన యేసుక్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ కేట్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు.







ఇబ్రహీంపట్నంలో...



కంచికచర్లలో...



మైలవరంలో...



పెనుగంచిప్రోలులో...



తిరువూరులో...

సచివాలయంపై రెవెన్యూ కన్ను?

ప్రజాశక్తి-గంపలగూడెం: మండల కేంద్రమైన గంపలగూడెంలో ప్రజల సౌకర్యార్థం రెండు సచివాలయాల నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నాయి. పూర్వ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్మితమైన సచివాలయం నందు గ్రామానికి చెందిన పూర్తి సచివాలయ సిబ్బంది విధులు నిర్వహించడం, పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటైన సచివాలయాన్ని అప్పటి అధికారులు భవనాన్ని పంచాయతీరాజ్ ఆస్తిగా స్వీకరించారుగానీ కొంత సిబ్బంది కొరతతో కార్యకలాపాల నిర్వహణ జరగలేదు. దీనితో ఆ భవనాన్ని మరో కీలక శాఖ వాడుకునేందుకు కన్నేసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఉన్న రెవెన్యూ శాఖ కార్యాలయం శిథిలావస్థకు చేరిందన్న నెపంతో సచివాలయ వ్యవస్థకు చెందిన నూతన కార్యాలయాన్ని రెవెన్యూ కార్యాలయంగా వాడుకునేందుకు రంగ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పరమైన అవసరాలు వస్తే శాఖల మధ్య సమన్వయంతో భవనాల తాత్కాలిక పనులకు వాడుకునే అవకాశాలు ఉండొచ్చు. కానీ, సంబంధిత శాఖ అధికారులకు గానీ, ప్రజా ప్రతినిధులకు గానీ తెలియకుండానే నేరుగా సచివాలయం -2 భవన పై ఏర్పాటైన బోర్డును తొలగించేందుకు రంగం సిద్ధమైంది. రెవెన్యూ కార్యాలయం నుండి ఆర్డీవోకి, ఆర్డిఓ నుండి కలెక్టర్ కు కార్యాలయ మార్పుకు ప్రతిపాదనలు పంపడం, అనుకూలంగా ఉత్తర్వులు రావడం ఇదంతా చకచకా జరిగిపోయింది. దీనితో అటు పంచాయతీకి, ఇటు మండల పరిషత్ కు స్థానిక తహసీల్దార్ నోటీసులు పంపినట్లు సమాచారం. పంచాయతీరాజ్ శాఖ కు చెందిన ఈ భవనాన్ని రెవెన్యూ శాఖకు ఇవ్వడమా లేదా అన్నది తేల్చుకోకముందే రెవెన్యూ కార్యాలయంగా మార్చాలనుకోవడం దురదష్టకరమని పలువురు



ఆరోపిస్తున్నారు. వాస్తవానికి పంచాయతీ రాజ్ చట్టం 188 ప్రకారం ఇతర శాఖలకు ఆస్తుల బదలాయింపు ఉండదు. అయితే గంపలగూడెం ప్రధాన రహదారి పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న నూతన సచివాలయాన్ని ఎందుకు వాడడం లేదని డిఎల్డిఓ ప్రశ్నించినట్లు సమాచారం. ఇటీవల గంపలగూడెం వచ్చిన నేపథ్యంలో ఆ సిబ్బందిని ఆరా తీశారు. వెంటనే సచివాలయం-2లో విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిసింది.



నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

పాడిచెత్తకు వస్తువుల పంపిణీపై విశేష ప్రజాదరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల పరిధిలోని వేమవరం, వేమవరప్పాలెం, నాగవరంలో స్వచ్ఛరథం ద్వారా గురువారం పొడి చెత్తకు గృహోపకరణకు సంబంధించిన వస్తువులతో పాటు నిత్యావసరాలను స్థానికులకు గ్రామ కార్యదర్శి పామర్తి దుర్గా నాగ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందనతో మంచి ఆదరణ లభించిందని మల్లేశ్వరరావు అన్నారు. ఈ స్వచ్ఛ రథం ద్వారా గ్రామస్తులు ఎందుకు ఉపయోగం లేని వస్తువులు స్క్రాప్ ఇచ్చి నిత్యావసర వస్తువులు పొందుతున్నారని ఆయన చెప్పారు. పనికి రాని ప్లాస్టిక్ ఇతర వస్తువులు ఎక్కడ పడితే అక్కడ వెయ్యకుండా స్వచ్ఛ రథానికి అందించడం ద్వారా నిత్యవసర వస్తువులు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు) : కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌కు గురువారం గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. గుంటూరు జిల్లా అమరావతిలోని వెంకటపాలెంలో ఏర్పాటుచేసిన పూర్వపు ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పాయ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనేందుకు ప్రత్యేక విమానంలో వచ్చిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు గన్నవరం విమానాశ్రయంలో గుడివాడ ఆర్డిఓ జి. బాలసుబ్రమణ్యం తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, గన్నవరం విమానాశ్రయం సిఎస్ఓ ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్లకు కాలనీ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : అసంఘటిత రంగంలో ఎంతో కాలంగా పనిచేస్తూ విద్యుత్తు సరఫరాలో మరమ్మతులు, కొత్త గృహాలకు వైరింగ్ తదితర పనులు చేసుకునే ఎలక్ట్రిషియన్స్ కోసం కాలనీ ఏర్పాటు చేసి అర్హులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని మచిలీపట్నం ఎలక్ట్రీషియన్స్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వానికి పలువురు విజ్ఞప్తి చేశారు. గురువారం మచిలీపట్నంలో రామానా యుడు పేటలో జరిగిన నగర ఎలక్ట్రిషియన్ల సర్వసభ్య సమావేశం లో ఈ మేరకు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారా యణను, స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర ను, పార్లమెంట్ సభ్యులు బాల సౌరిని, జనసేన ఇన్చార్జి ఉమ్మడి కష్ణా జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణను కోరుతూ తీర్మానం చేశారు. నగర ఎలక్ట్రిషియన్ ల సంఘ లీగల్ అడ్వైజర్ గా సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి ఎలక్ట్రికల్స్ అధినేత మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంత కాలంగా ఎలక్ట్రిషన్ల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. అర్హులైన నిరుపేద ఎలక్ట్రిషియన్లకు ఇళ్ల



సీనియర్లను సత్కరిస్తున్న దృశ్యం

స్థలాలు కేటాయించి కాలనీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌ను మామిడి కష్ణ కోరారు. ఎలక్ట్రిషన్లకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులు ఉచితంగా ఏర్పాటు చేయాలని కోరారు. సీనియర్ ఎలక్ట్రీషియన్లు వెంకటేశ్వరరావు, మేకల వీర శివాజీ, మాదిరెడ్డి ఈశ్వర్, దుర్గాప్రసాద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అపార్ అనుశక్తి కంపెనీ ఏరియా మేనేజర్ కిషోర్, పూర్వ సంఘ అధ్యక్షులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ చల్లపల్లి సేవలు స్ఫూర్తిదాయకం

- ట్రస్టుకు లక్ష విరాళం అందించిన వైద్య దంపతులు

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛ చల్లపల్లి సేవా కార్యక్రమం 11 సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగటం స్ఫూర్తిదాయకమని ఒంగోలుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ పురుషోత్తం - డాక్టర్ ఉదయిని దంపతులు కొనియాడారు. గురువారం స్వచ్ఛ చల్లపల్లి 3693వ రోజు కార్యక్రమంలో వారు తమ కుమార్తె డాక్టర్ స్వాతి, అల్లుడు డాక్టర్ సందీప్‌లతో కలిసి పాల్గొని స్వచ్ఛ సేవ చేశారు. గ్రామ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న డాక్టర్ డి.ఆర్.కె. ప్రసాద్ - డాక్టర్ పద్మావతి దంపతుల నేతృత్వంలోని స్వచ్ఛ కార్యకర్తల సేవలను వారు అభినం



విరాళం అందిస్తున్న దృశ్యం

దించారు. రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దొప్పలపూడి వెంకటేశ్వర్లు దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. చల్లపల్లి అభివద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న 'మన కోసం మనం' ట్రస్ట్‌కు డాక్టర్ పురుషోత్తం దంపతులు రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 35 మంది స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో కెయు ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఉయ్యూరు ఏజీ అండ్ ఎస్జీఎస్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన కృష్ణా విశ్వవిద్యా లయం అంతర్ కళాశాలల బాలుర బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం సాయంత్రం ముగి శాయి. ఉత్కంఠ భరితంగా జరిగిన పోటీల్లో కృష్ణా విశ్వవి ద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ విజేతలను అభినందిస్తూ భవిష్యత్ లో మరింత ఉత్సాహంతో క్రీడల్లో రాణించాలని అభిలాషించారు.



ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా ఆర్ విజయ కుమారి, కళాశాల పిడి డా.పి గోపిలు విద్యార్థులను అభినందించారు.



నివాళులర్పిస్తున్న మాజీ ఎంఎల్ఎ సింహాద్రి రమేష్‌బాబు

పూర్ణచంద్రరావుకు నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల : శ్రీకాకుళం గ్రామ వైఎస్ఆర్సీపీ బీసీ విభాగం అధ్యక్షులు తమ్మనబోయిన శ్రీరాములు తండ్రి పూర్ణచంద్రరావు (80) అనారోగ్యంతో మరణించారు. గురువారం సూరపనేనివారిపాలెంలోని వారి నివాసానికి చేరుకున్న అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు, పూర్ణచం ద్రరావు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీరాములు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు వేమూరి వెంకట్రావు, ప్రవీణ్, మాదాసు సీతారాంబాబు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.



చీరలు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల : క్రిస్మస్ సందర్భంగా ఎన్నారై దంపతులు అనూష-ప్రదీప్‌ల కుమార్తె నీసా కేట్లిన్ తన కిడ్డీ బ్యాంకులో దాచుకున్న 80 వేల రూపాయలతో 252 మంది వృద్ధులకు, వితంతువులకు చీరలను పంపిణీ చేసింది. ఇమ్మానియేల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సీఎస్ఐ, ఐఈఆర్ఎఫ్ చర్చిలలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది గద్దె కోటినాగులు-సుభాషిణి దంపతులు చేతుల మీదుగా వస్త్రదానం చేసారు. అనంతరం వందలాదిమందికి అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.

కోడిగుడ్ల ధరలకు రెక్కలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : సామాన్యుడి ఆహారం కోడి గుడ్డు ధర కూడా కొండెక్కి కూర్చుంది. హెూల్ సేల్‌లో ఒక్కోటి రూ.7.30. బహిరంగ మార్కె ట్‌లో 8 రూపాయల పైన అమ్ముతుం డటం వల్ల సామా న్యుడి వంటింట్లో ఆమ్లెట్ గుమ గుమలు కరువవుతున్నాయి.



ఉత్పత్తి తగ్గిపోవడం వల్లే రోజురోజుకీ రేట్లు పెరుగు తున్నాయని, పౌల్ట్రీ చరిత్రలోనే ఇదే అత్యధిక ధర అని వ్యాపారులు చెబుతున్నారు. మరోపక్క సామాన్యులు మాత్రం గుడ్డు ధరలు విని అమ్మో అంటున్నారు. గతంలో 30 కోడిగుడ్లు రూ.160-170 వరకు విక్రయించేవారు. 10 రోజులుగా 30 కోడి గుడ్లను రూ. 210-220 వరకు హెూల్‌సెల్ మార్కెట్‌లోనే విక్రయిస్తున్నారు. నాటు కోడి గుడ్లు అయితే ఒక్కో గుడ్డును రూ.15 వరకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌కు తగిన ఉత్పత్తి లేకపోవడం వల్లే కోడి గుడ్ల ధరలు పెరిగిపోతున్నాయని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు చెబుతున్నారు. గతంలో తెలుగు రాష్ట్రాల్లో కలిపి రోజుకు సుమారు 8 కోట్ల గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. అయితే, కోడి గుడ్ల ఉత్పత్తికి అవసరమయ్యే దాణ, మక్కలు, చేపపొట్టు వంటి వాటి ధరలు పెరిగిపోవడంతో చాలా మంది పౌల్ట్రీ రైతులు కోళ్ల ఫారాల నిర్వహణ ఆపేశారు. దీంతో గుడ్ల ఉత్పత్తి తగ్గిపోయింది. ఒకప్పుడు ప్రతి రోజు కనీసం 20 కోట్ల గుడ్లు కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉండేవని ఇప్పుడా పరిస్థితి లేదని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు చెబుతున్నారు. మరో రెండు నెలలు ఇదే ధర ఉంటుందని పౌల్ట్రీ యజమానులు చెబుతున్నారు.

కీలక నేత కాకాని వెంకటరత్నం

ప్రజాశక్తి-ఉయ్యూరు : స్వాతంత్ర్య సమర యోధుడిగా, పిసిసి అధ్యక్షుడుగా భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన కాకాని వెంకటరత్నం నేటితరం రాజకీయ నాయకులకు ఆదర్శనీయుడని మండలంలోని ఆకునూరు గ్రామ సర్పంచ్ గోలి వసంత కుమార్ అన్నారు. కాకాని వెంకటరత్నం 53వ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలో ఆయన కాంస్య విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కాక జిల్లాకు ఆయన పుట్టిన గ్రామానికి చేసిన సేవలు అనిర్వచనీ యమని కొనియాడారు. జిల్లాలో పాడి పరిశ్రమను కాపాడేందుకు ప్రసిద్ధిగాం చిన విజయ డైరీని నెలకొల్పటంలో ఆయన కీలకపాత్ర పోషించారని, అలాగే గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ జిల్లా పరిషత్ హై స్కూల్ పోస్ట్ ఆఫీస్ వంటి ఎన్నో నెలకొల్పారని ఎంతోమందికి ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాల ఆర్థిక అభివద్ధికి తోడ్పడ్డారని అన్నారు ఈ కార్యక్రమంలో కాకాని మనవడు కాకాని విజయ్ కుమార్ త్రివేది వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగు టూరు) : కాకాని వెంకట రత్నం 53వ వర్ధంతి సంద ర్భంగా హనుమాన్ జంక్షన్ చిల్లింగ్ సెంటర్ ఆవరణలో గురువారం ఆయన కాంస్య విగ్రహానికి కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆంజనేయులు మాట్లాడుతూ



మాట్లాడుతున్న సర్పంచ్ వసంత కుమార్

సమాజ సేవకు, ప్రజా సంక్షేమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు కాకాని వెంకట రత్నం అని, ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, విలువలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రిగా రైతుల అభివద్ధికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా కాకాని గుర్తుండిపోతారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషి వల్లే కృష్ణా మిల్క్ యూనియన్ విజయవంతంగా కొనసాగుతోందన్నారు.

రోడ్లు అధ్వానం... ప్రయాణం నరకం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు మండలంలో సంవత్సరం పైబడి పాడైపోయి ఉన్న గుమ్మడిదుర్రు నుండి అనిగండ్లపాడు మీదుగా పెట్రోల్ బంక్ వరకు, అలాగే పెనుగంచిప్రోలు నుండి వేమవరం వెళ్లేదారిలో కాలువ కట్ట నుండి వేమవరం వరకు, ముచింతల రోడ్డు, ముళ్లపాడు రోడ్ల దుస్థితి అధ్వానంగా తయారైంది. గత సంవత్సరం వరదల సమయంలో వచ్చిన వరద ప్రవాహానికి రోడ్లన్నీ తీవ్రంగా కొట్టుకొని పోయాయి. అయితే వాటికి తాత్కాలికంగా వాహనాలు తిరిగేలా మట్టి రోడ్లను ఏర్పాటు చేశారు కానీ నిత్యము ఈ రోడ్లపై ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంతో కొన్ని చోట్ల అయితే అడుగు లోతు గుంటలు పడి నాలుగు చక్రాల వాహనాలపై ప్రయాణించే ప్రయాణికులకు కూడా ప్రాణ సంకటంగా మారింది. అయితే మళ్ళీ ఈ సంవత్సరం వచ్చిన వరదకు ఆ రోడ్డు ఇంకాస్త పాడైపోయి ఈ పరిస్థితి ఇంకాస్త ఎక్కువైంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్లపై ప్రయాణికులు ఇంత ఇబ్బందిపడుతున్న ఇంతకాలంగా ఈ రోడ్ల మరమ్మత్తులపై దృష్టి పెట్టకపోవడంపై ఈ రోడ్ల మరమ్మత్తు పనులు ఎందుకు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మత్తులు కొరకై ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ నిధులను నియోజకవర్గంలోని రెండు రోడ్ల నిర్మాణాల కొరకు ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూనే వాటితో పాటు నిత్యం



రద్దీగా ఉంటూ ప్రాణ సంకటంగా మారిన పెనుగంచిప్రోలు మండలంలోని ముళ్లపాడు, ముచింతల గుమ్మడిదూరు అనిగండ్లపాడు రోడ్డు అలాగె పెనుగంచిప్రోలు పాత వేమవరం రోడ్డుపై కూడా దృష్టి సారించాలని అధికారులను ప్రయాణికులు బలంగా కోరుతున్నారు.



కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న సాత్విక

సాత్వికకు అభినందన

ప్రజాశక్తి-నందిగామ: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని చిత్తులూరి హైస్కూల్లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి వక్తృత్వ పోటీలలో శ్రీవిద్యా హై స్కూల్ విద్యార్థిని ఎస్. సాత్విక (ఇంగ్లీష్ మీడియంలో) ప్రథమ బహుమతి సాధించింది. గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా పది వేల రూపాయల నగదు బహుమతి, షీల్డ్ అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు కందుల మల్లికార్జునరావు, డైరెక్టర్ మేకల రాము, ఆర్.రవి, ప్రిన్సిపాల్ ఐ.చిన్నజోన్ విద్యార్థినిని అభినందించారు.

టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా అఫ్సర్



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లికి చెందిన టిడిపి సీనియర్ మైనార్టీ నాయకులు మొహమ్మద్ జైనుల్ అబేద్దీన్ అలియాస్ అఫ్సర్ ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులయ్యారు. 2024 ఎన్నికలలో పార్టీ విజయానికి తన వంతు కృషి చేసి అందరి మన్ననలను పొందారు. ఇటు మున్సిపాలిటీలోను, అటు జిల్లా స్థాయిలో కీలకంగా వ్యవహరిస్తూ, పార్టీ పెద్దల ప్రశంసలు పొందారు. పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు ఎప్పుడు ప్రాధాన్యత లభిస్తుందని స్థానిక నాయకులు, పలువురు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుతూ అఫ్సర్ కు అభినందనలు తెలిపారు.

వైరల్ ఫీవర్‌తో పాడి గేదె మృతి

ప్రజాశక్తి-జి.కొండూరు: మండలంలోని చెవుటూరు గ్రామంలో వైరల్ ఫీవర్‌తో గురువారం పాడి గేదె మృతిచెందింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన వీసం ధనలక్ష్మి ఒక పాడి గేద మరియు రెండు దూడలను మేపుతూ తన పశువులపై ఆధారపడి జీవనం సాగిస్తుంది. పాడి రైతుకు సంబంధించిన గేదె ఆదివారం నుండి వైరల్ ఫీవర్ ఉండడంతో ఎటువంటి మేతగాని నీళ్ల గాని త్రాగలేదు. గ్రామంలోని ఓ ప్రైవేటు వైద్యునికి చూపించగా గత మూడు రోజుల నుంచి చికిత్స అందించారు. గురువారం ఉదయం ఏడు గంటల సమయంలో గేదె మృతిచెందింది. గత ఏడాది గేదెను లోనులో కొన్నామని, ఉన్నట్టుండి గేదె మృతిచెందటంతో తాము జీవనాధారం కోల్పోయామని ధనలక్ష్మి ఆవేదన వ్యక్తం చేసింది.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి జగ్గయ్యపేట: మండలంలోని గౌరవరం గ్రామంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై గురువారం విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు వెనుక వైపు బైక్ పై కూర్చున్న వ్యక్తి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. దీనితో బైకు ఆపకుండా వెళ్లిపోయిన డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



బీరువాలు, కుర్చీలు అందజేత

ప్రజాశక్తి-మైలవరం: ఐడిబిఐ నూజివీడు శాఖ చంద్రాల బ్రాంచ్ వారు మండలంలోని చంద్రాల ఆదర్శ పాఠశాలకు 70 వేల రూపాయల విలువ చేసి బీరువాలు, కుర్చీలు, టేబుల్లు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసా శ్రీనివాసరావు, బ్రాంచ్ మేనేజర్ విజయ్ ప్రదీప్, బంగారు బాబు, సుధాకర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు బాగు చేయరూ..!

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: మండలంలోని లింగగూడెం-గౌరవరం రహదారి అధ్వానంగా మారటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా రహదారిలో సుమారు రెండు కిలోమీటర్లు పిచ్చి చెట్లు బాగా పెరిగిపోయాయి. దీంతో రహదారికి రెండు వైపులా చాలా వరకు మూసుకుపోయాయి. అంతేకాకుండా ఈ రహదారిలో మూడు చోట్ల మూలమలుపులు ఉండటంతో ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకుండా ఉండటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. మూలమలుపు వద్ద వాహనాలు దగ్గరకు వచ్చేంత వరకు కూడా కనిపించడంలేదు. దీంతో ప్రమాదాలు తరుచూగా జరుగుతున్నాయి. ఆర్ఎంబి అధికారులు తక్షణమే



నిధులు మంజూరు చేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై ఆర్అండ్‌బి డిఈ పరశరాముడు మాట్లాడుతూ ప్రభుత్వానికి నివేదిక అందించడం జరిగిందని, నిధులు రాగానే మరమ్మతులు చేపడతామని తెలిపారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ 9 సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారంటేనే ఆయన గొప్పతనం తెలుస్తోందన్నారు. ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన వాజ్ పేయి ఎంతో కష్టంతో ఎదిగి దేశానికి నాయకత్వం వహించారన్నారు. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయ్ నాంది పలికారన్నారు.



విజయవాడ వన్‌టౌన్లో మాజీ కార్పొరేటర్ ఉత్తమ్‌చంద్ బండారి ఆధ్వర్యంలో 37వ డివిజనో వాజ్‌పేయి జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.వి.రామారావు, మువ్వల సుబ్బయ్య, బబ్బురి శ్రీరాం, పీయూష్ దేశాయ్, హనుమంతరావు, ఉత్తమ్ , బాలాజీ బెంగాల్, పొట్టి శ్రీహరి, బాలాజీ స్వీట్స్ సుబ్బారావు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధికి ఇన్నోవేషన్ క్యాంపస్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ విజ్ఞాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సంయుక్తంగా ఇన్నోవేషన్ క్యాంప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ ఇంచార్జి బి.రాజశేఖర్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ ఇన్నోవేషన్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. నగరంలోని డీఎఈటీ కళాశాలలో వరుసగా నిర్వహించిన సన్మాన కార్యక్రమాలతో, సామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ (ఎస్ఐసి) కార్యక్రమం కింద భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాల కల్పనలో తన వేగాన్ని మరింతగా పెంచింది అని తెలిపారు. ఈ సంవత్సరం విజ్ఞాన్ కళాశాల నుండి 500 మంది, డీఎఈటీ కళాశాల నుండి 250 మందికి, ఈ కార్యక్రమం కింద మొత్తం 750 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయబడ్డాయిఅని తెలిపారు. ఇది సాంకేతికత ఆధారిత భవిష్యత్తు కోసం యువతను సిద్ధం చేయాలనే సామ్‌సంగ్ లక్ష్యంలో మరో మైలురాయిని సూచిస్తుందని తెలిపారు.

హోటల్ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ లో కాకతీయ బిర్యాని రెస్టారెంట్‌ను నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పుల్లారావు, టిడిపి సీనియర్ నాయకులు అనుమోలు కిషోర్‌బాబు, మండవ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 387వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయ కుడు కే స్టీవెన్, బూరగ అంకయ్య, బిసూర్యప్రకాష్ ప్రారంభించారు.

అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో ఉద్యోగ, ఉపాధ్యాయ, దళిత సంఘాల ఆధ్వర్యంలో గాంధీ సెంటర్‌లో అంబేద్కర్‌కు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ దళిత సంఘాల నాయకులు పిల్లి జయరాజు పాల్గొన్నారు.



ఏపీ ఎస్ఆర్ఎంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. సుమారు 300 మందికి పైగా పూర్వ విద్యార్థులు సమావేశానికి హాజరు కావడంతో వర్సిటీ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఉత్సాహభరిత వాతావరణంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ సమ్మేళనాన్ని ప్రారంభించారు. జాతి ప్రయోజనాలను కాంక్షిస్తూ దేశ, రాష్ట్ర పురోభివృద్ధికి దోహదపడాలని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ విద్యార్థులకు సూచించారు. జ్ఞాపకాల దొంతరలను నెమరు వేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టే కార్యక్రమంగా సమ్మేళనాన్ని అభివర్ణించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో





అలరించాయి. కళలు, క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు, బహుమతులను అందజేశారు. నూతన అంకుర సంస్థలను స్థాపించి పారిశ్రామిక రంగంలో కృషి చేస్తున్న పేయలి ఇంద్ర కిరణ్ కుమార్, కొమ్మినేని గీతికలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు లభించాయి. రవితేజరెడ్డి. వి ప్రణవిలకు అంకుర సంస్థల పురస్కారాలు లభించాయి. ఉత్తమ ఫ్యాకల్టీలుగా ఎంపికైన డాక్టర్ గంగిరెడ్డి, డాక్టర్ బసిచందన్స్, డాక్టర్ మణికందన్, డాక్టర్ ప్రధాని బసులకు అవార్డులను ప్రకటించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, డీన్ డాక్టర్ విష్ణుపథ్, స్టూడెంట్స్ అఫైర్స్ డైరెక్టర్ మేజర్ గురు ప్రీత్ సింగ్ నారంగ్, పూర్వవిద్యార్థుల సంఘం ప్రెసిడెంట్ ఇంద్రకరణ్ పాల్గొన్నారు.



అవనిగడ్డలో దుస్తులు అందిస్తున్న విక్కుర్తి



గుడివాడలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



భక్తిశ్రద్ధలతో క్రిస్మస్

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు, మండల పరిధి గ్రామాల్లో గురువారం క్రిస్మస్ పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. క్రీస్తు జన్మదినం పురస్కరించుకుని చర్చిల్లో వేకువ జామునుంచి ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఇమ్మానుయేల్ చర్చిలో జాన్ డేవిడ్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జరిగిన ప్రార్ధనలో పలు ప్రాంతాలనుంచి తరలివచ్చి పాల్గొన్నారు. ఐలోబెన్నిట్, ఐదవ వార్డ్ లోని ఫస్ట్ బాప్టిస్ట్ చర్చ్ సేవకులు రెవరెండ్ ప్రభుదాస్ క్రీస్తు సంఘం నిర్వాహకులు పి. లూకా ఆర్సీఎం చర్చిల్లో క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. గండిగుంట ఆనందపురం చర్చిలో ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-మొవ్వ:** మొవ్వ మండలంలోని పలు క్రీస్తు దేవాలయాలలో క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని తాకాయి. బుధవారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత చర్చిలలో ప్రార్థనలు చేస్తూ ఏసుక్రీస్తును కొవ్వొత్తుల దీపాల కాంతితో స్వాగతం పలికారు. ఆయా చర్చిల నిర్వాహకులు ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించారు. దీనిలో భాగంగానే మొవ్వ మండల పరిధిలోని కూచిపూడిలో ఆర్,సి,ఎం చర్చ్ లో ఫాదర్ క్రీస్తు జననానికి సంబంధించిన పలు కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే పెదపూడిలోని బేతేలుచర్చ్, మొవ్వలోలైఫ్ గ్రౌండ్స్ లో యేసే జవాబు ఆధ్వర్యంలోనే కాకుండా మొవ్వ మండలంలోని 21 గ్రామాలలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ :** క్రీస్తు జన్మదినం క్రిస్మస్ ప్రజలలో ప్రేమ త్యాగం సేవా భావాలను పెంపొందిస్తుందని ఉమ్మడి కృష్ణా జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కోడూరు కు చెందిన తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. క్రీస్తు మార్గంలో పయనించే వారు తమను తాము తగ్గించుకుని, సమాజానికి సేవ చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తారన్నారు. టీఎస్ఆర్ ఆ మార్గం లో నడవడం అభినందనీయమన్నారు. ఏపీఎస్ఆర్టిసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, అగ్ని కుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, వంగవీటి శంతన కుమార్, అమ్మిశెట్టి వాసు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** క్రీస్తు ఆగమనాన్ని స్వాగతిస్తూ పలు దేవాలయాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని మౌంట్ కార్మెల్ ఆర్‌సిఎం దేవాలయం, కోతిబొమ్మ సెంటర్‌లోని అవిలాపురి చిన్న తేరేజమ్మ ఆర్.సి.ఎం.-2 దేవాలయంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో క్రైస్తవ విశ్వాసులతో మతాలకు అతీతంగా వేలాది మంది ప్రజానీకం పాల్గొన్నారు. రాత్రి 11 గంటల సమయంలో స్థానిక ఏలూరు రోడ్డులోని ఆర్‌సిఎం చర్చిలలో ఫాదర్లు గుజ్జుల మైఖేల్, ప్రతాప్‌లు, గుడ్‌వ ఎన్‌పేట చర్చిలో విచారణ గురువులు ఎం.లూయిస్‌రాజు, కె.దేవాకుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో సందేశాన్ని అందించి క్రీస్తు జనన పశువుల కొట్టం(స్క్రిబ్) ప్రారంభించి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, సభ్యులు, బెజ్జం సువర్ణరాజు, మెండా కిరణ్, తోట బెనర్జీ, అంతోని, క్రీస్తురాజు పాల్గొన్నారు. అలాగే స్థానిక రైల్వేస్టేషన్ రోడ్‌లోని సిఎస్ఐ చర్చిలో, సత్యనారాయణపురంలో ఫుల్‌గాస్పెల్ చర్చిలో, పెద్దకాల్వ సెంటర్‌లోని గాస్పెల్ ప్రేయర్ టెంపుల్ మినిస్ట్రీస్‌లో, నాగవరప్పాడులోని రివైవల్ పెంతుకొస్తు మినిస్ట్రీస్, చౌదరిపేటలోని షారోను ప్రార్ధనా మందిరం మందపాడులో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో క్రిస్మస్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ శివారు సాలి పేట చర్చిలో ఫాదర్ బిరుదుగడ్డ రవికుమార్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. పురిటిగడ్డలో జరిగిన వేడుకల్లో ఐవీఎం డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతులు పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు. సంచార జాతుల పిల్లలతో: ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు చల్లపల్లి కరెంటు ఆఫీసు సమీపంలోని గుడారాల్లో నివసించే పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, వారికి శాంతాక్లాజ్ టోపీలను పంపిణీ చేశారు. స్థానిక సిబిఎం చర్చిలో పాస్టర్ రెవరెండ్ దేవదానం పెరికా దేవదానం పాస్టర్లకు క్రిస్మస్ సందర్భంగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం క్రిస్మస్ సందేశం అందించారు. సేవ చేయడమే నిజమైన క్రిస్టమస్

సాటివారితో ప్రేమ,దయ క్షమాగుణం కలిగి ఉండడమే అసలైన క్రిస్టమస్ అని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. విజయవాడ రోడ్ లో నివాసం ఉంటున్న సంచార జాతికి చెందిన కుటుంబాలతో కలసి గురువారం క్రిస్టమస్ వేడుకలను జరుపుకున్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవం అనేది మతం కాదని ప్రశాంతమైన జీవన విధానాన్ని కొనసాగించే ఒక ఉత్తమమైన మానసిక స్థితి అని తెలిపారు. చల్లపల్లి మండలం కొత్తమాజేరు లోని షారోను ప్రార్ధనా మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పి.శుభకుమార్,ఎస్తేరు రాణి,మేడేపల్లి సుబ్బారావు, అనగాని ప్రదీప్, మద్దాల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ప్రేమ, కరుణ, శాంతి తత్వానికి ఏసుక్రీస్తు మార్గదర్శకుడని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది చిత్తర్వు నాగేశ్వరరావు అన్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని గురువారం మండలంలోని చిత్తర్వు స్వగ్రామం మామిడికోళ్ల చర్చిల్లో క్రిస్మస్ కేక్‌లను ఆయన చేతుల మీదుగా కట్ చేశారు. తొలుత చర్చిలకు కేకులతో పాటు స్వీట్లు, పండ్లను చిత్తర్వు అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్లు ఫ్రాన్సిస్, పిన్‌హాస్, వైఎస్సార్ సీపీ నాయకులు చావా నాగేశ్వరరావు, బద్రెడ్డి బద్రీన్యాద్, నిరీక్షణరావు, గోపి, ప్రభుదాసు, కిశోర్, శిఖామణి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఉంగుటూరు మండలం, పెద్దవుటపల్లిలో బ్రదర్ జోసఫ్ తంబి పుణ్యక్షేత్రం లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుదవారం రాత్రి 11 గంటలకు తంబి కళావేదికలో క్రీస్తు జయంతి మహోత్సవం సందర్భంగా దివ్య పూజాబలి నిర్వహించారు. ఈ దివ్య పూజా బలిలో మేరీమాత కపూచిన్ ప్రావిన్స్ ప్రొవిన్సియల్ మరియదాస్ ప్రత్తిపాటి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అంటే ప్రేమ, శాంతి, నిరీక్షణ, ఆనందానికి సంకేతమని ప్రసంగం అన్నారు. అందుకే ప్రపంచ వ్యాప్తంగా క్రీస్తు జయంతిని నిర్వహిస్తున్నారన్నారు. ఈ దివ్య పూజా బలిలో బ్రదర్ జోసెఫ్ తంబి పుణ్యక్షేత్రం రెక్టర్ జోసెఫ్ పాలడుగు, విచారణ గురువులు అభిలాష్ గోపు, కన్యా స్త్రీలు, బ్రదర్స్ విచారణ కు చెందిన అన్ని గ్రామాల ప్రజలు, తంబి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దవుటపల్లి యువకులు తయారుచేసిన పశువుల పాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** క్రిస్మస్ పండుగను అవనిగడ్డ మండలంలో వాడవాడల ఘనంగా నిర్వహించుకున్నారు. బుధవారం అర్ధరాత్రి నుండి ఆర్.సి.యం చర్చలతో పాటు, పలు క్రైస్తవ దేవాలయాలలో అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ ప్రార్ధన మందిరాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడంతోపాటు కొన్ని ఆలయాల ఎదుట క్రీస్తు పుట్టుక వృత్తాంతాన్ని తెలిపే పశువుల ఆకలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా అవనిగడ్డ శివారు కోటగిరి లంకలోని ఆర్సిఎం చర్చిలో అవనిగడ్డ విచారణ గురువు ఫాదర్ సురేష్ మెర్లో, పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రైస్తవులకు బైబిల్ లోని క్రీస్తు పుట్టుక, వత్తాంతాన్ని వివరిస్తూ బోధనలు వినిపించారు.

అలాగే మండలంలోని మోదుమూడి, కొత్తపేట, దక్షిణ చిరువోలు లంక, వేకనూరు, పులిగడ్డ లోని పాతకోట, అవనిగడ్డ ఎనిమిదవ వార్డులోని ఆర్సిఎం చర్చ్, బేతేలు చర్చ్ తో పాటు పలు ఆలయాలను విద్యుత్ దీపాలు కలంకరించి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

క్రీస్తు మార్గం ఆచరణీయం : విక్కుర్తి

ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గం, సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు సూచించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం అవనిగడ్డ ఒకటో వార్డులోని విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం 300 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకష్ణ, పులిగడ్డ చంద్ర, పోతన .ఆంజనేయులు, పోతన. నాగరాజు, బర్మా. శ్రీనివాసరావు, మేక శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడి ముక్కల :** మండలంలోని తాడంకి, కృష్ణాపురం, లంకపల్లి తదితరచోట్ల వేడకలు ఘనంగా నిర్వహించారు. ఆయా చోట్ల కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



గుడ్లవల్లేరులో...



మొవ్వలో...



చల్లపల్లిలో...



మాట్లాడుతున్న తహశీల్దార్ సీతారామయ్య

మధ్యాహ్న భోజన నిర్వహణపై తహశీల్దార్ సంతృప్తి

ప్రజాశక్తి- తాడేపల్లి : స్థానిక తహశీల్దార్ డి.సీతారామయ్య పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో అమలు జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు మార్చి 16 నుండి పరీక్షలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో విద్యా శక్తి మరియు 100 రోజుల సంసిద్ధత కార్యక్రమం గురించి 10వ తరగతి ప్రతి సెక్షన్ కు వెళ్లి విద్యార్థుల నుండి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. చదువుకోడానికి వీలుగా అన్ని ఏర్పాట్లు బాగా ఏర్పాటు చేశారు అధ్యాపక వర్గాన్ని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ముస్తాబవడానికి అద్దాలు దువ్వెనలు తాల్కం పౌడర్,నైల్ కట్టర్లు విడివిడిగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఏర్పాటు చేశామని, ఇతర ప్రభుత్వ పథకాలన్నీ పాఠశాలలో సుజావుగానే జరుగుతున్నాయని వివరించారు. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఒకేషనల్ ఉపాధ్యాయులు అందరి సమిష్టి కృషితో ఎక్కువమంది విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి బోగి ఎస్టేట్‌లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 ఐదవ రోజు నాలుగు జట్టుల మధ్య రెండు మ్యాచ్ లను నిర్వహించారు,మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏటా మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ, ఎంపీఎల్ -4లో నేడు లెజెండ్స్ లెవెన్, సంజయ్ సీసీ జట్టుల మధ్య నిర్వహించిన మ్యాచ్‌లో సంజయ్ సీసీ జట్టు విజయం సాధించగా, క్లాసిక్ లెవెన్, వైడ్ బాల్ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో వైడ్ బాల్ వారియర్స్ టీమ్ విజయం సాధించింది. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారుడుకి మాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో 3 వేల రూపాయల నగదు బహుమతి అందజేసిన కూటమి నాయకులు.

ఆనందరావుకు సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి మన్నెం వారి వీధిలో క్రిస్మస్ పర్వదినాన్ని పరిష్కరించుకొని 99 సంవత్సరాలు వయసు ఉన్న రిటైర్డ్ పాస్టర్ ఆనందరావును ఆయన నివాసంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు ఘనంగా సత్కరించారు. పాస్టర్ ఆనందరావుకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి, నూతన వస్త్రాలు, పండ్లు అందజేశారు. మన్నెం వెంట టీడీపీ కార్యదర్శి భైరబోయిన శ్రీనివాసరావు ఉన్నారు. అదేవిధంగా నిడమర్రులో ఏసోబు అనే ప్రభు విశ్వాసుడిని కూడా సత్కరించి నూతన వస్త్రాలు అందజేశారు.

ఎపి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్లు ఎంపిక



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఒడిశాలోని భువనేశ్వర్ లో డిసెంబర్ 27 నుండి 31 వరకు జరుగనున్న 19వ జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ కు ఆంధ్రప్రదేశ్ జట్లు పయనమైనట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ బాలుర, బాలికల జట్లు ప్రాతినిత్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. బాలుర విభాగంలో పీ.వి.చిన్మాస్, ఎన్.క్రిష్ ధరణ్ రెడ్డి, వి.జయరాం సంజయ్ (ఎన్టీఆర్ జిల్లా), ఎస్.ఈశ్వర హితేష్, ఎన్.అర్జున్ సాయి, ఎస్.కె.తంజీల్ (కృష్ణాజిల్లా), ఎన్.అవినాష్ (గుంటూరు), ఎమ్.హేమ రామ్ శంకర్ (పల్నాడు జిల్లా), బాలికల విభాగంలో ఏ.శ్రీ వైశాలి, పీ.జాహ్నవి, జి.నిత్య, ఎస్.ఈశ్వరి (ఎన్టీఆర్ జిల్లా), బి.తేజ శ్రీ (కాకినాడ), టి.కృష్ణ సత్య శ్రీ(గుంటూరు), డి.అలియా, కె.కావ్య (అనంతపురం) ఎంపికయ్యారు.



150 మందికి కంటి పరీక్షలు


ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్లలోని శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం (రోశయ్య గారి బట్టల దుకాణం) 59వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు. షాపు అధినేత మండల సుధాకర్ ఆధ్వర్యంలో నందిగామ ఐకాన్ కేర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో పోలీస్ స్టేషన్ పక్కన శ్రీ వెంకటేశ్వర క్లాత్ ఎంపోరియం వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.. ఈ వైద్య శిబిరంలో 150 మంది రోగులకు వివిధ రకాల కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఐకాన్ కేర్ కంటి ఆసుపత్రి వైద్యులు పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్స అవసరమని నిర్ధారించారు. మండల సుధాకర్ ఆధ్వర్యంలో గత దశాబ్దకాలంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలిగా విజయలక్ష్మి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలిగా కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్, న్యాయవాది ధరణికోట విజయలక్ష్మి నియామకమయ్యారు.



ధరణికోట విజయలక్ష్మి కొండపల్లి మున్సిపాలిటీ ఎన్నికలలో 16 వార్డుల పోటీచేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. ప్రతిపక్షంలో పార్టీ తరపున పోరాటాలలో కీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షురాలిగా కీలక పదవులు దక్కడంతో మరింత బాధ్యత పెరిగిందని, తనకు పదవి తగ్గడానికి కారణమైన ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్, ఎంపీ కేశినేని శివనాధ్, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం పనిచేస్తూ 2029 తిరిగి కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



దుర్గమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్ కుటుంబ సభ్యులతో కలిసి దుర్గగుడిని గురువారం సందర్శించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్, స్థానాచార్య వి.శివప్రసాద్ ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అమ్మ వారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు.

ఎసి బస్ టికెట్ ధరలో రాయితీ

ప్రజాశక్తి-తిరువూరు: ఏపీఎస్ ఆర్టీసీ తిరువూరు డిపో నుండి హైదరాబాద్ వెళ్లే ఇంద్ర ఏసి బస్ టికెట్ ధరలో పది శాతం రాయితీ ఇస్తున్నట్లు డిపో మేనేజర్ ఎ.సుబ్రహ్మణ్యం తెలిపారు. శీతాకాలం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. హైదరాబాద్ బీహెచ్ఈఎల్, వరకు వెళ్ళుటకు 3805 సర్వీస్ నెంబరు గల ఇంద్ర ఏసీ బస్సు టికెట్ ధర రూ.660 ఉండగా 10 శాతం రాయితీకి రూ.600 ఇవ్వబడుతుందని చెప్పారు. అప్ అండ్ డౌన్ టికెట్ బుక్ చేసుకున్న వారికి తిరువూరు నుండి హైదరాబాద్‌కు రూ.600, హైదరాబాద్ నుండి తిరువూరుకు రూ.500 మొత్తం రూ 1100కి ఇవ్వబడుతుందన్నారు.



నూరి క్లినిక్ లేబొరేటరీ ప్రారంభం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఏర్పాటు చేసిన నూరి క్లినికల్ లేబోరేటరీ (రక్త పరీక్షా కేంద్రం)ను గురువారం ఉదయం కొండపల్లి పురపాలక ఛైర్మన్ మరియు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు ప్రారంభించారు. మరో ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ న్యాయవాది అమ్మాజీ హాజరయ్యారు. లేబరేటరీ నిర్వాహకులు వల్లూరు స్వామి దాసు ఎన్నో ఏళ్లుగా వైద్య రంగంలో సేవలు అందిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో రక్తపరీక్ష కేంద్ర ఏర్పాటు చేసి అవసరమైన వారికి ఇంటి వద్దనే రక్ష పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. అందరికీ అందుబాటులో ప్రతిరోజు ఉదయం 7 గంటలకు 9 గంటలకు రక్ష పరీక్షలు నిర్వహిస్తామని నిర్వాహకులు వల్లూరు జనార్ధన స్వామి దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరిమి కొండ బాలాజీ, కోయ నెహ్రూ పాల్గొన్నారు.

12న ఎన్జీజివోస్ ఎన్‌టిఆర్ జిల్లా శాఖ ఎన్నికలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా శాఖకు ఎన్నికలకు నోటిఫికేషన్‌ను విడుదల చేస్తున్నట్లు ఎన్నికల అధికారి ఏపీ ఎన్జీజివోస్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఏపీ ఎన్జీజీఓస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాను ఈ నెల 29న ఎన్జీజీవోస్ హోమ్‌లో పబ్లిష్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా శాఖకు సంబంధించి ఒక అధ్యక్షుడు ఒక సహాధ్యక్షులు ఒక కార్యదర్శి ఒక కోశాధికారి,ఒక కార్యనిర్వాహక కార్యదర్శి ఐదు ఉపాధ్యక్షులు ఒక మహిళా ఉపాధ్యక్షురాలు - ఐదు సంయుక్త కార్యదర్శులు ఒక మహిళ సంయుక్త కార్యదర్శి కలిపి మొత్తం 17 పోస్టులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జనవరి 3వ తేదీన నామినేషన్లు స్వీకరిస్తామని, అదేరోజు నామినేషన్ల పరిశీలన, అర్హుల జాబితా ప్రచురణ, నామినేషన్ల ఉపసంహరణ, తుది జాబితా ప్రచురణ నిర్వహిస్తామన్నారు. ఒక్కొక్క పోస్టుకు ఒక నామినేషన్ మాత్రమే దాఖలు అయితే అదే రోజున ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ప్రకటిస్తామని ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేస్తే 12వ తేదీన ఎన్నికలు నిర్వహించి అదేరోజు కౌంటింగ్ అనంతరం ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. సహాయ ఎన్నికల అధికారిగా రాష్ట్ర సంఘ ప్రచార కార్యదర్శి బి.జానకి, పర్యవేక్షకుడిగా రాష్ట్ర కార్యదర్శి వి.సుబ్బారెడ్డి వ్యవహరిస్తారని తెలిపారు.

గోద్రేజ్ హైప్రోటీన్ పనీర్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

గోద్రేజ్ జెర్సీ తమ హై ప్రోటీన్ పనీర్‌ను కేవలం రూ.99 ధరకు వద్ద విడుదల చేసిందని సంస్థ మార్కెటింగ్ హెడ్ డి.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్యాక్‌తో 30 గ్రాముల ప్రోటీన్‌ను అందిస్తోందని, నిజమైన పాలతో తయారు చేయబడిన ఈ ప్యాక్ అధిక పోషక విలువలతో కూడిన మృదువైన ఆకృతిని అందించడానికి రూపొందించబడిందని తెలిపారు. గణనీయమైన ప్రోటీన్ లోపం సవాలును ఎదుర్కొంటున్న సమయంలో, ప్రోటీన్ లభ్యతను ప్రతి ఒక్కరికీ చేరువ చేయటానికి ప్రయత్నిస్తూ ఈ ఆవిష్కరణ జరిగిందని తెలిపారు. గోద్రేజ్ జెర్సీ హై ప్రోటీన్ పనీర్ ఆధునిక రిటైల్ చైన్ సంస్థల్లో, సాంప్రదాయ రిటైలర్ల వద్ద అందుబాటులో ఉంటుందని, విస్తృత శ్రేణిలో వినియోగదారుల లభ్యతను నిర్ధారిస్తుందని అన్నారు. ఈ విడుదల గోద్రేజ్ జెర్సీ నిరంతర ఆవిష్కరణ, లభ్యత, విశ్వసనీయ పోషకాహారం పట్ల నిరంతర నిబద్ధతను సూచిస్తుందని తెలిపారు. ప్రీమియం పాల ప్రోటీన్‌ను ఎలా సొంతం చేసుకుంటుందో పునర్నిర్వచిస్తుందని తెలిపారు.

అసాంఘిక శక్తులపై చర్యలు : ఎసిపి

ప్రజాశక్తి-వత్సవాయి: గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని నందిగామ ఏసీబీ తిలక్ అన్నారు. గురువారం మండలంలో వత్సవాయి పోలీస్ స్టేషన్లో సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రజలు ఉండాలని అన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు పరిష్కారం కోసం తమ వంతు కషి చేస్తామని తెలిపారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో



జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎస్ఐ పి ఉమామహేశ్వరరావు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

27న మండల దీక్ష

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

కొత్త పేట వాగులోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈ 27వ తేదీన అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో మండల దీక్ష పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వై.సీతారామయ్య, చైర్మన్ నందిపాటి వెంకటనాగ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు, శనివారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బిబిఎ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



ప్రజాశక్తి-విజయవాడ: క్రిస్టమస్ సందర్భంగా గురువారం బెజవాడ బార్ అసోసియేషన్‌లో క్రిస్టమస్ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సినీ నటుడు రాజకుమార్ విచ్చేసి బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సినీ జీవితంలో తన మొదటి సినిమా అయిన అమ్మ రాజీనామా విజయవాడలోనే షూటింగ్ జరిగిందని 27 సినిమాలలో హీరోగాను మొత్తం 74 సినిమాలలో నటించానని, టీవీ మెగా సీరియల్స్ లో నటించానని, అనుకోకుండా విజయవాడ వచ్చి ప్రతిష్టాత్మకమైన బెజవాడ బార్ న్యాయవాదుల సమక్షంలో క్రిస్టమస్ పండగ జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. టిడిపి రాష్ట్ర ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సినీ రంగంలో ప్రముఖ హీరోగా ఉంటూ తన కుమారుడని న్యాయవాద వృత్తిలోకి తీసుకొని వచ్చి తన కొడుకు ద్వారా చట్టాన్ని కాపాడే బాధ్యత స్వీకరించిన సినీ హీరో రాజ్ కుమార్ అభినందనలు తెలిపారు. బెజవాడ బార్ అధ్యక్షులు ఎకె బాష మాట్లాడుతూ మానవాళి కష్టాలను తీర్చడం కోసం క్రీస్తు మానవ రూపంలో బాల యేసుగా జన్మించిన క్రిస్టమస్ పండుగ రోజు సినీ నటుడు రాజ్ కుమార్ విజయవాడ న్యాయవాదుల వద్దకు వచ్చి క్రిస్టమస్ కేకు కట్ చేసి పండుగను జరుపుకోవడం అంతా ప్రభువు ఆశీస్సుల వల్లనే ఇంత ఘనంగా క్రిస్మస్ జరుపుకున్నామని అన్నారు. అదేవిధంగా క్రిస్టియన్ న్యాయవాదులందరూ ఏసుప్రభు ప్రబోధించినట్లు ప్రేమ కరుణ దయ మానవత్వంతో అందరినీ కలుపుకొని బెజవాడ బార్ కి వన్నె తెచ్చి జీసస్ మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది, మాజీ ఉపాధ్యక్షులు ఆది, నందిగామ బార్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఆజాద్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఎన్.బాల, జనరల్ సెక్రెటరీ కె.వి.రంగారావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ రాజ్యలక్ష్మి పెండెం ప్రముఖ న్యాయవాది షేక్ అనీఫ్, జాన్ విక్టర్ పాల్గొన్నారు.